ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 01.04.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వచ్చే పదేళ్లలో భారతదేశం ఆర్థిక స్వయం సమృద్ధి సాధిస్తేనే బయటి నుంచి ఎదురయ్యే సవాళ్లను తట్టుకొని నిలబడగలదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. జ్ఞానవాపి మసీదు దక్షిణాది సెల్లార్ లో పూజలు చేసుకోవచ్చని జనవరి 31న వారణాసి కోర్టు ఇచ్చిన అనుమతిని రద్దు చేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది.
3. రాష్ట్రంలోని కొన్ని చోట్ల పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు చేసిన ఆరోపణలను రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఖండించారు.
4. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదంతో బిజెపి సీనియర్ నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వాన అందరికీ అభివృద్ధి ఫలాలను అందిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు.

**PM MUMBAI:**

వచ్చే పదేళ్లలో భారతదేశం ఆర్థిక స్వయం సమృద్ధం సాధిస్తేనే భౌగోళిక ప్రభావాల నుంచి తట్టుకొని నిలబడగలదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆయన ఈరోజు ముంబైలో రిజర్వ్ బ్యాంకు 90వ వార్షికోత్సవ కార్యక్రమంలో చెప్పారు. భారతీయ బ్యాంకింగ్ రంగ పరివర్తన ఒక అధ్యయనాత్మక అంశమని నరేంద్రమోదీ రిజర్వ్ బ్యాంకు 90వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం, ఆర్బిఐ తీసుకున్న చర్యల వల్ల బ్యాంకింగ్ రంగం లాభాదాయకంగా మారి పరపతి వృద్ధిని సాధిస్తుందని అన్నారు. ప్రభుత్వ బ్యాంకుల నిరర్థక

ఆస్థులు 2018లో 11.25 శాతం ఉండగా, ఇవి గత ఏడాదిలో 3 శాతానికి పడిపోయాయని వివరించారు. ఈ లక్ష్య సాధనలో రిజర్వు బ్యాంకు ప్రముఖ పాత్ర వహించిందని చెప్పారు.

**NSD**

**SC-GYANVAPI:**

జ్ఞానవాపి మసీదు దక్షిణాది సెల్లార్ లో పూజలు చేసుకోవచ్చని జనవరి 31న వారణాసి కోర్టు ఇచ్చిన అనుమతిని రద్దు చేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే ఇరు వర్గాల ప్రజల ప్రార్ధనలు, పూజలు చేసోకోవడానికి జ్ఞానవాపి ప్రాంగణంలో అనుమతిస్తూ యధా పూర్వ స్థితి కొనసాగించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డిపై చంద్రచూడ్, జెబీ పార్డీవాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. యధాపూర్వ స్థితికి భంగం కలిగించరాదని ఆదేశించింది. హిందువులు దక్షిణం నుంచి సెల్లార్ లోకి ప్రవేశించి పూజలు చేసుకోవాలని, ముస్లీంలు ఉత్తరం నుంచి సెల్లార్ లోకి ప్రవేశించి ప్రార్ధనలు చేసుకోవాలని ఆదేశించింది. ఈ కేసు విషయంలో తుది తీర్పు వచ్చే వరకు ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి.

**NSD**

**UTTAM:**

రాష్ట్రంలోని  కొన్ని చోట్ల పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు చేసిన ఆరోపణలను సాగునీరు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోసిపుచ్చారు. హైదరాబాద్ గాంధిభవన్ లో ఈరోజు ఆయన మాట్లాడుతూ... అవాస్తవాలు, తప్పుడు సమాచారంతో చంద్రశేఖరరావు చేసిన ఆరోపణలను ఖండించారు. చంద్రశేఖరరావు ఆరోపించినట్లు ఏ రంగానికి, ఏ ప్రాంతానికి కరెంట్ కోత లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరంతరాయ విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం కృషి చేస్తుంటే చంద్రశేఖరరావు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో 24 గంటలు విద్యుత్ సరఫరా కొనసాగిస్తుందని సాగునీటి శాఖ మంత్రి స్పష్టం చేశారు.

**PN**

**HOME SECY-BCAS:**

ఈనాడు ఎదురవుతున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాల బెడద పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్ర హోం కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా హెచ్చరించారు. కొత్త ఢిల్లీలో ఈరోజు ఆయన సివిల్ ఏవియేషన్ సేవల బ్యూరో 38వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ... కృత్రిమ మేధా, జిపిఎస్ జామింగ్, డ్రోన్లు, సైబర్ బెడదలు పెద్ద సమస్యగా మారాయని అన్నారు. వీటి నుంచి భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఆయన సివిల్ ఏవియేషన్ సేవల బ్యూరోను కోరారు. దేశంలో పౌర విమానాయ రంగం వేగంగా వృద్ధి చెందుతోందని 2024 లో ఈ రంగం రికార్డు నెలకొల్పుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పౌర విమానాయన సేవల బ్యూరో అధికారులకు పతకాలను ప్రదానం చేశారు.

**NSD**

**TET:**

TET ఫీజులలను తగ్గించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ మంత్రి హరీశ్ రావు కోరారు. టెట్ ఫీజులను భారీగా పెంచ డం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ , ఎస్టీ, దివ్యాంగులకు కూడా ఫీజుల్లో రాయితీలు ఇవ్వలేదని ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాశారు. నిరుద్యోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం సరికాదని, గత ప్రభుత్వంలో టెట్ రెండు పేపర్ల ఫీజులు 400ల రూపాయలు మాత్రమే ఉండేదని గుర్తు చేశారు.

**PN**

పొన్నం ప్రభాకర్

గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈరోజు హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహెడ మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల

సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. వేసవికి ముందే భూగర్భ జల మట్టం పడిపోవడంతో నీటి సమస్య ఉత్పన్నమైందన్నారు. కాంగ్రెస్ కరువు తెచ్చిందని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరారావు అనడాన్ని తప్పు పట్టారు.

పిటిసి, సిద్దిపేట

**PROPERTY TAX:**

2023-24 ఆర్థిక సంవత్సరంలో గ్రామపంచాయితీల్లో ఆస్థి పన్ను విషయంలో రాజన్న సిరిసిల్లా జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. మార్చి 30, 2024 నాటికి జిల్లాలో 7 కోట్ల 50 లక్షల రూపాయలు వసూలు చేయవలసి ఉండగా, 6 కోట్ల 92 లక్షల రూపాయల వరకు ఆస్థి పన్ను వసూలు చేసి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని, అధికారులను అభినందించారు. వంద శాతం లక్ష్యాన్ని సాధించడానికి ఇంకా 13 లక్షల రూపాయల మేరకు పన్ను వసూలు చేయవలసి ఉందని అన్నారు.

**PTC**

శాంతి కుమారి

కాగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఈరోజు సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వేసవి త్రాగునీటి సరఫరా ప్రణాళికను ధాన్యం కొనుగోలు , ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తు పనులు , వేసవి కాలంలో తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాల పై చర్చించారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**KISHAN REDDY:**

సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదంతో బిజెపి సీనియర్ నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వాన అందరికీ అభివృద్ధి ఫలాలను అందిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దేశంలో గత దశాబ్ద కాలంలో ఎన్నికల తాయిలాల నుంచి పరివర్తనం చెంది దీర్ఘ కాల ఆర్థిక, సామాజిక ప్రయోజనాలే లక్ష్యంగా సుస్థిర సంక్షేమ కార్యక్రమాల దిశగా ఎదగడం జరిగిందని కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో ఈరోజు ఆయన పార్టీ కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో చేపట్టిన పరివర్తనాత్మక విధానాల వల్ల లక్షలాది మంది పేదరికం నుంచి బయటపడడంతో వివిధ రంగాలలో సమగ్రాభివృద్ధి జరిగిందని అన్నారు. విదేశీ సహాయంపై ఆధారపడే పరిస్థితి నుంచి స్వయం సమృద్ధంతో ప్రపంచ పోటీదారుగా భారత్ అవతరించిందని అన్నారు.

**PN**

**NIZAM SAGAR:**

నిజామాబాద్ జిల్లాలో ఆర్మూరు పట్టణంలో ఈ తెల్లవారుజామున నిజాం సాగర్ కాలువ గట్టు తెగిపోయి ఒక జర్నలిస్ట్ కాలనీతో పాటు అనేక ప్రాంతాలు నీటమునిగాయి. అనేక మంది ఇళ్లు ఖాళీ చేసి తరలివెళ్లారు. భారీ ఎత్తున నీటి ప్రవాహం కారణంగా పట్టణంలో కరెంట్ స్తంభాలు పడిపోయాయి. దీంతో ఆ ప్రాంతంలో అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ప్రధాన కాలువ కట్టలకు చాలా కాలం నుంచి మరమ్మత్తులు లేకపోవడంతో ఒక గట్టు తెగిపోయిందని స్థానికులు తెలిపారు. నిజాంసాగర్ త్రాగునీరు, సాగునీరు సరఫరా చేస్తోంది.

**PTC, SIRCILLA**

ములుగు

రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈరోజు ఏటూరు నాగారం ఆకులవారి గణపురం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఏటూరు నాగారం మండలంలోని రైతు వేదికలో జిల్లా పౌరసరఫరాల శాఖ

ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలుపై శిక్షణ తరగతుల కార్యక్రమానికి హాజరయ్యారు.

స్ట్రింగర్, ములుగు

**వాయిదా**

రేపు జరగాల్సిన మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ను వాయిదా వేసినట్లు భారత ఎన్నికల కమిషన్ సెక్రటరీ ప్రఫుల్ల అవస్తీ ఒక ప్రకటనలో  తెలిపారు. జూన్ 2వ తేదీన కౌంటింగ్ జరుగుతుందని చెప్పారు.

పిటిసి

**NIRMAL**

పోలింగ్ విధులు, ఇ.వి.ఎం యంత్రాల పని తీరుపై పూర్తి అవగాహన కలిగి వుండాలని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులకు సూచించారు. ఈరోజు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ప్రిసైడింగ్ , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానంపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ , ఈ విషయం చెప్పారు.

పిటిసి, నిర్మల్

**TSDCA:**

తప్పుదోవ పట్టించే వాణిజ్య ప్రకటనలకు సంబంధించి హోమియోపతి, మరొక ఆయుర్వేద మందును తెలంగాణ ఔషధ నియంత్రణ సంస్థ పట్టుకుంది. స్టోనిల్ టాబ్లెట్ అనే హోమియోపతి మందు మూత్రపిండాల్లో రాళ్లను నిర్మూలించడానికి దోహదపడుతుందని, అలాగే హెమ్టాబ్ టాబ్లెట్లు మహిళల ఆరోగ్య సమస్యలను నివారిస్తుందని ప్రకటించడం తప్పుదోవ పట్టించడమే అని ఆ సంస్థ పేర్కొంది. 1954 ఔషధాలు, మందుల చిట్కాల నివారణ చట్టం కింద ఇవి తప్పుడు ప్రకటనలని పేర్కొంది.